**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 30 సెప్టెంబర్, 2021.

## కడప స్టీల్‌ప్లాంటు, రామాయపట్నం పోర్టులను కేంద్ర ప్రభుత్వం తక్షణం నిర్మించాలి

బిజెపి కేంద్ర ప్రభుత్వం కుంటిసాకులు చెబుతూ రాష్ట్రంలో కడప స్టీల్‌ప్లాంటు ఏర్పాటును, రామాయపట్నం పోర్టు నిర్మాణం నిర్లక్ష్యం చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది.

విభజన చట్టం ప్రకారం కడపలో స్టీల్‌ప్లాంటు, దుగరాజుపట్నంలో మేజర్ పోర్టు కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని నిర్మించాలి. అయితే కడపలో స్టీల్‌ప్లాంటు ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై ఉక్కు శాఖ టాస్క్‌ఫోర్స్ నివేదిక రాలేదని కుంటిసాకులు చెబుతూ కేంద్రం రాష్ట్రంలో స్టీల్‌ప్లాంటు నిర్మాణాన్ని ప్రక్కనపెట్టింది. తన ఆధీనంలోని ఉక్కు శాఖ నుండి టాస్క్‌ఫోర్సు నివేదిక సకాలంలో తెప్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.

దుగరాజుపట్నం మేజర్‌పోర్టు స్థానంలో ప్రత్యామ్నాయ ప్రాజెక్టు ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వం నుండి రాలేదని ప్రకటిస్తూ కేంద్రం తన బాధ్యత నుండి తప్పుకోవాలని చూడడం సరికాదు. రాష్ట్రంలో దుగరాజుపట్నం పోర్టు స్థానంలో రామాయపట్నం పోర్టును మేజర్‌పోర్టుగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాలి.

కేంద్రం ఇప్పటికైనా విభజనహామీల చట్టంలో పేర్కొన్న కడప స్టీల్‌ప్లాంటు నిర్మాణం, రామాయపట్నం పోర్టు అభివృద్ధి వెంటనే చేపట్టి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి